
# యంత్రం

**కామాక్షి**

*ఎవరి మనసు వారికే కొరకరాని కొయ్య. ఇక ఎదుటివారి మాట ఎందుకు? ఒకప్పుడు మూచాయగా తెలిసినా మనసుకు నమ్మకం కుదరదు. తీరా ఒక నిశ్చయం అంటూ ఏర్పరచుకున్న తరువాత కథ మొదటికి వస్తే?*



"ఆలోచనాశక్తి గల వ్యక్తికి సమస్య కాని, అసలు ఆలోచన అనే అరలేని ఉత్తి మెదడు మాత్రమే గల ప్రాణికి సమస్య అనేదే లేదు. అదే లేనప్పుడు వాడు మానవుడైనా, మానవుడికి మూలపురుషుడైన వానరుడైనా, వామనుడైనా, మానవ జంతువైనా, మత్స్యమైనా ఒకటే. వాస్తవానికి మనిషి కూడా జంతువే. అయితే మనిషి ఒక్క జంతువుకాదు. అనేక జంతువుల సమాహారం. అందుచేతనే కోతిలా పళ్ళు ఇకిలిస్తాడు, పులిలా గాండ్రిస్తాడు, సింహంలా గర్జిస్తాడు, మేకలా అరుస్తాడు, కుక్కలా మొరుగుతాడు, కుందేలులా దూకుతాడు, తేలులా కుడతాడు, పాములా పగబడతాడు—ఆఖరికి కీటకమైన చీమలా పాకుతాడు. ఇన్ని లక్షణాలతో పాటు నక్కజిత్తులు కూడా ఉన్నాయి. అదీకాక గాడిదలా పనిచెయ్యగలడు. ఈవిధంగా కీటకాది జంతుపర్యంతం అన్ని లక్షణాలూ కల మానవుడు అన్నిటికంటె విశిష్టంగా ఎందుకున్నాడూ అంటే, వాడికి ఇన్ని జంతువులలోనూ లేని మెదడనే పదార్థం, ఆలోచనా శక్తి కలిగినది ఉండడంవల్లనే. ఆ శక్తిలేని మెదడనే మాంస పదార్థం అన్ని జంతువులలోనూ ఉంది. ఆహార నిద్రాభయాదులను గమనింపజేసేది అదే. మనిషికి ఇవి అవశ్యమైనవే. ఆహార సముపార్జన, భయంనుంచి రక్షణ, నిద్రావకాశాలు చూసు



అన్వేషణ

ఫోటో—ఎస్. జి. శేషగిరి (కోయంబత్తూరు-9)

కోవడంలోనే ఈ మానవ ప్రాణి తదితర జంతువులకంటె భిన్నంగా వర్తించగలుగుతున్నది. కనిపించిన జంతువును తినేయడం, వంట కెదిగిన పైరులను నాశనం చేయడం, భయపడి తిరగబడడం, ఆ తిరుగుబాటులో స్వపరభేదంలేకుండా చావడమో, చంపడమో సాగించడం, దొరికిన బురద గుంటలోనో, దుమ్ముగుట్టమీదనో పడి నిద్రపోవడం వంటివి చెయ్యడం లేదు కనకనే, వీడి ఆలోచనా శక్తికి ప్రాముఖ్యం ఏర్పడింది. ఈ ఆలోచనా శక్తి అంతతో ఆగితే ఏ ప్రమాదమూ ఉండేదికాదు. ఇది సక్రమంగా నడవ డానికి ఎంత అవకాశమున్నదో, అక్రమంగా నడవ డానికి అంతకంటె సావకాశాలున్నాయి. వింటున్నావా?"

అంటూ ఉపన్యాసధోరణిలో సాగుతున్న వెంకటప్పయ్య గొంతు గుక్క తిప్పుకుంది.

ఎదురుగా కూర్చుని శ్రద్ధగా ఆలకిస్తూన్న సుశీల అంతవరకూ మౌనంగా విని, "బాబయ్య గారూ, ఎందు కింకా నన్ను బాధిస్తారు? తెలిసి కావచ్చు, తెలియక కావచ్చు—ఏదో చేశాను. పోనీ, తెలిసే చేశానని ఒప్పుకుంటాను. తప్పుచేశానని మాత్రం నేను ఒప్పుకోను. తెలిసి చేశానని అనలేను. ఎంత తెలివితక్కువదాన్నయినా చూస్తూ చూస్తూ ముళ్ల డొంకల్లా, పళ్లేరు ముక్కల్లా ఉన్న గోతిలోదూకుతానా? నమ్మండి, నన్ను. మీముందు నిజం చెపుతున్నాను. ఎప్పుడూ అబద్ధమాడలేను నేను. నిజం చెప్పడం వల్లనే ఇన్ని అనర్థాలొచ్చాయి. అయినా అబద్ధమాడ లేకపోతున్నాను. నే నెన్నడూ అతన్ని ఆ దృష్టితో చూడలేదు. ఈనాడు మీరు నా దృష్టికి ఎలా అనుతున్నారో ఆనాడు అతనూ నా దృష్టికి అలానే అనాడు. అంతే బాబయ్యగారూ..."

కంట నీరు పెట్టింది. ఆమె గొంతు గద్గదమైంది. కన్నులనుండి ధారాపాతంగా బాష్పాలు స్రవిస్తున్నాయి. పెదవులు వణుకుతున్నాయి. శరీరమే గజగజలాడుతున్నది.

"ఎందుకమ్మా, అంత ఇదవుతావ్? మనిషి తనకుతానై చేసిన పనికి ఎప్పుడూ బాధపడ కూడదు. బాధపడేవారు ఆ పని చెయ్యనే కూడదు. నువ్వు మాట్లాడుతూ అన్నావే,

# స్వయంకృతం

'నేను తప్పు చెయ్యలే'దని? అదిమాత్రం నే నొప్పను. నువ్వీనాడు బాధపడకుండా ఉన్నట్లయితే నువ్వు చేసింది తప్పుకాదని నేనూ ఒప్పుకుంటాను. కాని ఈ బాధ ఉన్నదే, ఇది నువ్వు చేసిన తప్పుకు ఫలితం. కాదనకు. అర్థమైందా ఇప్పుడు తప్పంటే ఏమిటో?" అని ఆగాడు వెంకటప్పయ్య.

"ఆ మాట అని మీరునన్నింకా బాధిస్తున్నారా. బాబయ్యా? అసంభవం. సుశీల జీవితంలో తప్పు పని చెయ్యదు. తప్పుదుదారిని పోదు" అంది గంభీరంగా.

ఆమె కన్నులు ఒత్తుకున్నది. కూర్చున్న కుర్చీలోంచి లేచి వెళ్లి ఎదురుగా ఉన్న కిటికీ ఊచలు పట్టుకు నిలబడి శూన్యంలోకి చూస్తున్నది. ఆమె గుండెమాత్రం అనిర్వచనీయమైన మూగబాధను అనుభవిస్తున్నది.

వాతావరణం అంతా స్తబ్ధంగా ఉంది. గాలి కదలడం లేదు. చెట్టుకొమ్మమీది పక్షి ముక్కు కదపడం లేదు. ఆకాశమంతా మేఘాలతో నిండి పోయింది. లోపల ఉక్కగా ఉంది. వెంకటప్పయ్య మంచంమీంచిలేచి, "ఇలారా, అరుబయట మల్లిపందిరివార కూర్చుని మాట్లాడుకుందాం. నేను చెప్పేది నువ్వు జాగ్రత్తగా విని అర్థం చేసుకుందుకు ప్రయత్నించు. వృధాగా బాధ పడకు. ఎవరా వస్తున్నది? అతనేకదూ? ఏడాది క్రితం నీవల్ల తిరస్కృతుడై వెళ్లిపోయిన అతనే కాదూ? ఉండు. నేనే పిలుస్తాను. నువ్వు కూడా నా ప్రక్కన నిలబడు. నే పిలుస్తాను. రా, ఇలారా" అని వీధి తలుపుతీశాడు.

"బాబయ్యా, మీరు పిలవకండి. తనకు తానై వచ్చి చూడవలసిన ఇల్లు ఇది. చూద్దాం... అతివంతట అతను వస్తాడో, రాడో!" అంది, సుశీల.

రోడ్డుమీద నడిచే ఆ వ్యక్తి ఆ ఇల్లు దాటి వెళ్లిపోయాడు.

సుశీల నిట్టూర్చి, కంట తడిపెట్టింది.

వెంకటప్పయ్య కన్నులు ఆర్ద్రములే అయినా, ఆయన పెదవులపై చిరునవ్వు తాండవించింది. సుశీల వెనుదిరిగి వచ్చి పడక కుర్చీలో కూర్చుంది. వెంకటప్పయ్య వీధి గుమ్మంలోనే నిలబడి, అతను వెళ్లేదారి చూసి వెనుదిరిగి వచ్చాడు.

ఆయన లోపలకు వచ్చి కూర్చోబోతుండగా, "నమస్కారం, బాబయ్యగారూ..." అంటూ అతను లోపల అడుగుపెట్టి, "చెల్లాయికూడా ఇక్కడే ఉందే? ఈమధ్య మద్రాసులో ఉద్యోగం చేస్తున్నదని విన్నానే. సరే, అయితే నే నొక్క అరగంటలో వస్తానుండండి. ఇప్పుడే వచ్చేస్తా" అని వెనుదిరిగి వెళ్లిపోయాడు.

వెంకటప్పయ్యగారు ఏదో మాట్లాడదామను కుంటుండగానే అతను సందుమలుపు తిరిగేశాడు.

సుశీల చెమ్మగిల్లిన కన్నులు పైటతో అద్దుకుని, "రండి, బాబయ్యా. నేను అనుకుంటూనే ఉన్నాను. అతను మీతో మాట్లాడదామనే వచ్చాడు. నే నిక్కడుంటానని ఎరగడు. నేనింకా మదరాసులోనే ఉన్నాననుకున్నాడు. నన్ను చూడ్డం అతని కిష్టంలేదు. అందుకే వస్తానే వెళ్ళి పోయాడు" అంది.

"అలా ఎందుకనుకోవాలి, అమ్మడూ? అతను వస్తానన్నాడుకదా?" అని కుర్చీలో వాలా డాయన.

"మీ రెరుగరు, బాబయ్యా. అతని స్వభావం. ఎదుటివారికి బాధ కలుగుతుందంటే అతను నిజం చెప్పడు. అబద్ధమాడేసి అందరినీ సంతోష పెట్టడం అతని స్వభావం. ఒక్క మనిషి బాధ పడతాడన్నా అతనికి నిజంచెప్పడం ఇష్టం ఉండదు. ఎవరికీ ఏ బాధా కలగనప్పుడు, పైగా సంతోషం కలుగుతుందని తెలిసినప్పుడు అబద్ధాలాడినా తప్పు లేదనేది అతని సిద్ధాంతం. ఈ సిద్ధాంతాన్ని అతను అక్షరాలా అమలు జరుపుతాడు" అని, మళ్లీ కంట తడిపెట్టింది సుశీల.

వెనకవైపు కిటికీలోంచి రయ్యిమని గాలి దూసుకు వచ్చింది. దానితో రెండు, మూడు చినుకులు కూడా వెంకటప్పయ్యమీద పడ్డాయి.

ఆయన లేచి కిటికీ రెక్కలు మూస్తూ, "చూశావా, కన్నతల్లీ, మండువేసవిలోనే వడ గళ్ల వానలు కురుస్తాయి. అది ప్రకృతి ధర్మం. వింటున్నావా, తల్లీ?" అన్నాడు.

"వడగళ్ల వానలు వడగాడ్పు రోజుల్లో కురిసే మాట నిజమే. అవి అంతటా కురవ్వు బాబయ్యా" అంది సుశీల.

"ఔనమ్మా. అంతటా కురవకపోయినా, కుర వడమంటూ వస్తే వడగాడ్పులోనే వడగళ్ళ వానలు వస్తాయి.అంతవరకూ ఒప్పుకుంటావా?"

"ఒప్పుకోవడం కాదు, బాబయ్యా. దానికి అవ్యాప్తిదోషం ఉందంటున్నాను."

"ఈ తర్కంతోనే నువ్వు అందర్నీ హింసించి, నిన్ను నువ్వు హింసించుకుంటున్నావు" అన్నాడు వెంకటప్పయ్య.

"ఇప్పుడేకదా మీరన్నారు ఆలోచనా శక్తి ఒక్కటే మనిషికి విశిష్టంగా ఉన్నదని?"

(తరువాయి 58 వ పేజీలో)

"ఆలోచనాశక్తి అంటే తర్కంకాదే!"

"ఆలోచన అంటే ముందు వెనుకలు, మంచి చెడ్డలు పరిశీలించుకోవడం కాదా బాబయ్యా? తర్కం అంతకంటె భిన్నమైనదా?"

"పిచ్చితల్లి! నీలో నువ్వు చేసుకునేది ఆలోచన. ఎదుటివారితో సాగించే వాదోపవాదాలు తర్కం. సరే, ఈ శాస్త్రమీమాంస ఇప్పు డెందుకుగాని..." అని లేచి చుట్ట ముట్టించాడు వెంకటప్పయ్య.

"ఏమయినా, బాబయ్యా, సృష్టిలో చిత్ర మేమిటోగాని మానవుడు కోరేదానికి భిన్నమైనదే లభిస్తూ ఉంటుంది. ఒకరో, ఇద్దరో ఉంటారు అదృష్టవంతులు, తాము కోరుకున్న దానిని పొంద గలవారు. ఎక్కడో, ఏ విషయమో అవసరంలేదు. ఇప్పుడు మన ఇంట్లో అద్దెకు దిగిన వారున్నారా, ఆయన ఎంత కలివిడైన మనిషో ఆవిడంత ఏకాకి. మళ్లీ తన వాళ్ళు వస్తేమాత్రం పట్ట పగ్గాలు లేకుండా ఉంటుంది. ముఖ్యంగా, మరో ఇళ్లాలు ఎవరొచ్చినా ఆవిడకు భయమే. ఆఖరికి మా పెద్దన్నయ్య కూతురు సుభద్ర వచ్చినా ఆవిడకు అనుమానమే, ఆయనమీద. ఆయనకు మన సుభద్ర ఈడు కూతురుండే వయస్సు గదా! అయినా, అవిడ ఆ ఆలోచన చెయ్యదు. అదీ చిత్రం! ఆయనకు నలుగురు రావాలని ఉంటే,

## స్వయంకృతం

( 52 వ పేజీ తరువాయి)

ఆవిడకు ఒక్కతే కూర్చోవాలని ఉంటుంది. ఆయన లేనప్పుడు మే మెవరం వెళ్లినా—పాపం-- చాలా ఆప్యాయంగా మాట్లాడుతుంది. చూశావా, ఈ చమత్కారం?" అని నిట్టూర్చింది.

"అదే నేనూ చెపుదామనుకుంటున్నాను. ఆవిడకు ఆయనమీద ఆ అపనమ్మకం లేదనుకో. అప్పుడింక ఆ సంసారంలో సమస్య ఉందా? హాయిగా చిలకాగోరింకల్లా ఉండేవారుకాదూ? అయితే, సృష్టిధర్మం అదికాదమ్మా. ఏదో ఒక వెలితి ఉంచడమే దాని లక్షణం. కొండగోగు పువ్వుకి వాసన ఉంచితే ఎంత బావుండేది! కాని, ఉన్నదా? లేదు. అంతే. నువ్వు హాయిగా అతని ప్రేమను అంగీకరించి అతనితో సంసారానికి ఇష్టపడితే ఎంత బావుండేది! బావుండేవి జరుగుతూ ఉండడం సృష్టికి సాధారణ ధర్మం కాదమ్మా. అతను నిన్ను ప్రేమిస్తున్నాడు. అతన్ని మంజుల ప్రేమిస్తున్నది. అతను మంజులను ప్రేమించడు. నువ్వు అతన్ని ప్రేమించవు. ఇటువంటి కథలు సృష్ట్యాదినుంచీ జరుగుతూనే ఉన్నాయమ్మా" అని పచారు ప్రారంభించాడు.

"లేదు, బాబయ్యా. నే నతన్ని పెళ్లాడ్డానికే నిశ్చయించుకున్నాను. ఇప్పు డదే చెబుదామను కుంటున్నాను" అంది, మెల్లిగా.

వెంకటప్పయ్య ఉక్కిరి బిక్కిరై ఆమె కన్నుల్లోకి నిశితంగా చూశాడు. ఆయన మనస్సు సుడిగాలిలో గడ్డిపరకలా తిరగడం మొదలెట్టింది. చేతిలో చుట్ట జారిపోయింది. అప్రయత్నంగా చూపుడువ్రేలు ముక్కుమీద పడింది.

"అమ్మా" అనగలిగాడు.

"ఔను. బాబయ్యా...నేను నిశ్చయానికి వచ్చాను. మీకు తెలుసుగా...సాధారణంగా నేనొక నిశ్చయానికి రానని, వస్తే దానిలో ఇంక మార్పుండదనీనూ" అంది, ఆయన కెదురుగా వచ్చి నిలబడి.

"తెలుసునమ్మా. నువ్వు మళ్లీ కొత్త కథ ప్రారంభిస్తున్నావు. అందుకే నేను భయపడు తున్నాను" అని మరో చుట్ట వెలిగించాడు, వెంకటప్పయ్య.

## 2

"నా కిప్పుడు బాగా జ్ఞాపకానికి వస్తున్నది, బాబయ్యా...సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం ఇదే రోజున మొదటిసారి అతన్ని నువ్వు నాకు పరిచయం చేశావు. అప్పటి కతని కీ వూరిమీద పెద్ద అభిప్రాయం లేదు. ఉద్యోగంమీద కూడా దృష్టిలేదు. పరిచయమైన మరుక్షణంలోనే మా ఇద్దరి మధ్యా ఒకానొక ఆత్మీయత నెలకొన్నది. అప్పు డతను ఆగిన నాలుగు రోజుల్లోనూ కొన్ని గంటలు మాత్రమే మేమిద్దరం విడిచి ఉన్నాం. నాలుగోనాడు అతను వెళ్లిపోతుంటే నాకు కళ్ల వెంబడి నీళ్లొచ్చాయి. నిజంగా అతన్ని వెళ్ల నివ్వడం నా కిష్టంలేదు. వెళ్లడం అతనికీ ఇష్టం లేదు. ఇష్టంలేని పనులే ఎన్నో సంతోష ముఖంతో చేస్తుంటాడు మనిషి—అని నువ్వు చెప్పినప్పుడు నేను నమ్మలేకపోయాను. కాని నువ్వు చెప్పిన దానిలో నిజం ఆనాడు నాకు బోధపడింది.

అతను వారం పది రోజుల్లో తిరిగి వస్తానని నా చేతిలో చెయ్యేసి చెప్పాక, అతన్ని వదల గలిగాను. ఈ విషయం నీకు తెలీదు. అయితే, రెండోసారి అతనీ వూరు ఎప్పుడు వచ్చేదీ నీకు తెలీదు. తెలీనందువల్లనే నువ్వు అదేరోజు ఉదయం వూరికెళ్లావు. గుర్తుందికదూ! నిన్ను రైలెక్కించి నేనిక్కడే ఉండిపోయాను అతనికోసం. తక్కిన ఎందరితోనో అతను ఎన్నో అబద్ధా లాడేవాడు కాని, నాతోమాత్రం అబద్ధమాడ లేకపోయేవాడు. దేనిమాట ఎలా ఉన్నా, సరిగ్గా అన్నప్రకారం పదోనాడు పన్నెండు గంటల బండిలో వచ్చేశాడు.

అతనూ, నేనూ కలిసి ఇంటికి బయలు దేరాం. ఆ రోజు నువ్వు వెడుతున్నావనే గాక అతను వస్తున్నాడని కూడా నేను ఎంతో ఓపికగా వంట చేశాను. అతను వస్తున్నాడని తెలిసినందు వల్లనే నేను నీతో అన్నం తినకుండా స్టేషన్‌కు వచ్చాను. ఇద్దరం ఇంటికి వచ్చేసి హాయిగా కబుర్లు చెప్పుకుంటూ భోజనం చేశాం. ఆ రోజు మొదలు నాకు ఆఫీసంటే విసుగుపుట్టింది. అంతవరకూ ఏనాడూ ఆఫీసు మానవిదాన్ని ఆ రోజుల్లో సుమారు పదిరోజులయినా సెలవు పెట్టిఉంటాను. ముఖ్యంగా, నా మనస్సు అతనితో ఏదో ఆత్మీయతను అనుసంధించుకుంది. 'లౌ ఎట్ ఫస్ట్ సైట్' అనే దానికి అర్థం చాలా ఉంది. ప్రథమ వీక్షణంలోనే ప్రేమ ఏర్పడ్డానికి ముందు ఒకరిని గురించి ఒకరికి తెలిసి ఉండాలి. ముఖపరిచయం లేకపోయినా, ఇతర విషయాలన్నీ తెలియాలి. అప్పుడు ప్రథమ వీక్షణంలోనే ప్రేమ అంకురిస్తుంది. అయితే, ఆ ప్రేమ కామసంబంధమైనదే కావాలని లేదు. మగ వాడికి మగవాడిమీద కూడా ప్రేమ ఉంటుంది కదా! అయితే దానిని మైత్రి అంటున్నాము. అటువంటిదే స్త్రీ, పురుషుల మధ్య కూడా

### విజ్ఞప్తి

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికల్లో ప్రచురణార్థం కథలు, గేయాలు, ఫోటోలు, చిత్రాలు మున్నగునవి పంపేవారు పేరు, పూర్తి చిరునామా స్పష్టంగా వ్రాయవలసి ఉన్నది. ప్రచురణకు అంగీకరించే పక్షంలో ఆసంగతి తెలియపరచడము, ప్రచురణార్హం కాకపోతే త్రిప్పి పంపడము దుస్తరం అవుతున్న కారణంచేత ప్రత్యేకంగా ఈ విజ్ఞప్తి చేస్తున్నాము.

—ఎడిటర్


జర్మెక్స్
అన్ని రకాల చర్మ వ్యాధులకు

ఎగ్జిమా, ఏనుగు దురద, తామర, మొటిమలు, ఉడుకు బొబ్బలు, పుండ్లు ఇతర రకాల చర్మ వ్యాధులను నివారించగలదు.
విటిల్స్ ఓరియంటల్ బామ్ & ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, మద్రాసు

ఎందు కేర్పడకూడదు? అలానే అతనిని నేను చూశాను. అతనూ నన్నలానే చూస్తున్నాడను కున్నాను. బహుశా నువ్వేమనుకున్నావో నాకు తెలీదు. మా ఇద్దరినీ స్వేచ్ఛగా వదిలేయడంవల్ల నువ్వు కూడా మా అభిప్రాయంతోనే ఉన్నా వనుకున్నాను.

మే మిద్దరం ఒకే రిక్షాలో తిరగడం, నాటకాలకూ, సినిమాలకూ వెళ్లడం కూడా నువ్వెరుగుదువు. నువ్వు ఎవరితోనన్నా మాట్లా డుతూ కూర్చున్నప్పుడు, మేమిద్దరం లోపల గదిలో తలుపులు వేసుకు కూర్చోవడం కూడా నీకు తెలుసు. అతను నీ స్నేహితుడి కొడుకని నువ్వు చేరదీశావు. కాని, నీతోనే స్నేహితుడులా ఉండే వాడు. అతని తెలివితేటలు నన్ను ఆక ర్షించాయి. అంతకంటే నన్ను ఆకర్షించాయి. ఉద్యోగం చేస్తానని వచ్చిన అతడు, నెలరోజుల వరకూ ఆ విషయమే ఆలోచించలేదు. నువ్వు కూడా అతనితో ఆ విషయం కదపలేదు. నువ్వు ఉదయం తొమ్మిదింటికి నీ పనిమీద పోయి, రాత్రి తొమ్మిదింటికి వచ్చేవాడివి. అంతవరకూ ఈ కొంపలో మేమిద్దరమే. అయితే నేను రోజుల్లా ఇంట్లో ఉండ పోయినా, ఆఫీసుకి చాలా ఆలస్యంగా వెళ్లేదాన్ని. నాలుగుకాకుండానే వచ్చేసేదాన్ని. అతనేవో కబుర్లు చెప్పేవాడు. నేనేవో చెప్పేదాన్ని. ఆ రోజుల్లో ఆకాశవాణి నాటకోత్సవాలకు ఇద్దరం కలిసి వెళ్లేవాళ్లం. ఇతరత్రా ఎక్కడ నాటకం జరుగుతున్నా మే మిద్దరం హాజరు. అతను ఉద్యోగం లేక పోయినా ఏవో అవీ, ఇవీ వ్రాసి డబ్బు తెచ్చేవాడు.

ఆ తెచ్చే రోజుల్లోనే ఓనాడు—

అతని రెండు నవలలు అమ్మేసి నాలుగు వందలు తెచ్చాడు. అప్పటికి నేను రెండే రెండు చీరలతో కాలక్షేపం చేస్తున్నాను. నీ సంపాదన అప్పటికే దెబ్బతింది. అందుకే నేను నా అవసరా లేమీ నీకు చెప్పేదాన్ని కాదు. నా జీతంతోనే మనం బ్రతకవలసి వచ్చేది. అతను కూడా ఏదో నౌఖరీ సంపాదిస్తే బావుండు ననుకున్నావు నువ్వు. అప్పుడు నాలుగు వందలు తెచ్చాడు. అంతవరకూ నాకూ తెలీదు— అతను రెండు వందలు అప్పులో ఉన్నాడని. అతను నాలుగు వందలూ నా చేతిలో పెట్టి, సహారీ దుకాణానికి తీసుకు వెళ్లాడు. అప్పటికి మన పద్దులో మూట యాభై రూపాయలు బాకీ ఉంది. అందులో వంద చెల్లించమన్నాడు. అత నివ్వవలసిన అప్పులు రెండువందలూ తీర్పించేశాడు. ఇంక వంద ఉన్నది. బట్టల కొట్టుకి నడిపించాడు. రెండు లుంగీలు కొన్నాడు. నన్ను రెండు చీరలు తీసుకోమన్నాడు. ఒక్క క్షణం సందేహించాను. అతని ముఖంలోకి చూశాను. 'తీసుకో' అన్నాడు మామూలుగానే.

ఒకపక్క బట్టల అవసరం, రెండోవంక ఆత్మీయంగా చూసే మిత్రుని బహుమానం. అంతే!

రెండు చీరలు తీశాను. ధరలు అడిగాడు. ముప్పై అయిదుకంటె దాటలేదు. మరో పది హేనుకి కూడా కొనుక్కోమన్నాడు. రెండు సాదావి తీసుకున్నాను. తీసుకున్నాక ఒకటి రెండు రోజులు చాలా మథనపడ్డాను. అయితే 'నాకే ఓ అన్నయ్య ఉంటే కొనిపెట్టడా?' అను కున్నాను. అంతే! మళ్ళీ అది ఆలోచించలేదు. నీతో చెప్పనూ లేదు. నేను కొన్న గుడ్డల్లో ఇంతవరకూ చిరగకుండా మన్నినవి అవే. ఆ చీరలు కనిపించినప్పుడల్లా నా కతను కని పిస్తూనే ఉంటాడు.

ఒకటి రెండుసార్లు అనుకున్నాను—అవి రెండూ చింపి అవతల పారేద్దామని. కాని ఆ వూహ వచ్చినందుకే ఎంతో బాధపడ్డాను. ఇప్ప టికీ అవి పెట్టెలో భద్రంగానే ఉంచాను.

నువ్వు ఎరుగుదువు—ఒక్కోనాడు సాయం త్రం మే మిద్దరం షికారు వెడితే, నువ్వొచ్చి తాళంలేక గుమ్మంలో కూర్చోవలసి వచ్చేది. మరొకప్పుడు అతను సాయంకాలానికి ఇంటికి చేరకపోతే అతనుండే చోట్లన్నీ వెతుకుతూ బయలుదేరేదాన్ని. నా కిప్పటికీ జ్ఞాపకం. ఆ రోజున అతను రేడియోలో కావ్యగానానికి వెళ్లాలి. న్యాయంగా మూడున్నరకల్లా అక్కడ ఉండాలి. కాని నేను ఎంత ప్రయత్నించినా, మూడున్న రకు ఇంటికి రాలేకపోయాను. నాలుగయింది వచ్చేసరికి. అప్పుడే బయలుదేరి వెళ్లాం. రికా ర్డింగు రూములోకి నేను కూడా కలిసే వెళ్లాను. అక్కడ అతన్ని ఎరిగిన ఇద్దరు ముగ్గురు అడి గారు, 'ఈ అమ్మాయెవరు?' అని. మా 'కజిన్' అన్నాడు. కొందరు లోతులు ఆరా తీశారు. కొంచెం తబ్బిబ్బయ్యాడు. వాస్తవానికి అతన్ని నేను 'అన్నయ్యా' అని ఎన్నడూ పిలవలేదు. అతను నన్ను 'చెల్లీ' అని అనలేదు. ఎవరడిగినా 'కజిన్' అనే చెప్పేవాడు.

నేను వంట చేస్తుంటే అతను దగ్గరగా కూర్చుని అన్నీ అందించేవాడు. అటువంటప్పుడు అతనిమీద నాకు కొంచెం అనుమానం కలిగేది. ఒక్కోనాడు మే మిద్దరం ఒకే కంచంలో తినే వాళ్ళం. అటువంటప్పు డతను నా బుగ్గమీద మెతుకుందని నవ్వుతో గిల్లిన రోజులున్నాయి.

ఓనాడు....

దాసీది రాకపోతే నేను అంట్లు తోము కుంటున్నాను. అతను కూడా నాకు సాయంగా తోమడం మొదలెట్టాడు. ఇలా అనేకవిధాల అతను నా కష్ట సుఖాల్లో భాగస్వామ్యం వహి స్తున్నా, అప్పుడప్పుడు నామీద నువ్వు కేక లేస్తున్నా అతను సహించలేక నిన్ను ఎదురు కొనేవాడు. అప్పుడు నీకు మా ఇద్దరిమీదా కోపం వచ్చేది. నాకు లేనిపోని అధికారాలు కల్పి స్తున్నాడని అతన్ని నువ్వు మందలించిన రోజు లున్నాయి. అయినా అతను నన్ను సమర్థించడం మానలేదు.

మరొకప్పుడు....

నేను 'హారిరిషా ముగ్ధ వధూనికరో'

అనన్య సామాన్య ప్రచారంగల తెలుగు వారపత్రిక ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

# తరచుగా మూత్ర విసర్జన

చక్కెరతోగాని, చక్కెర లేకుండగాని తర చుగా మూత్రం విసర్జించడం ప్రమాదకర మైన చిహ్నం. అది శరీర తత్వాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, రోజు రోజుకు రోగిని మృత్యు సమీపానికి తీసుకువస్తుంటుంది. ఆరం భంలో శారీరకంగా కానీ, మానసికంగాకానీ శ్రమపడడానికి అయిష్టత, నడుం నొప్పి, దృష్టి మాంద్యం, తొడలవద్ద తిమ్మిరి, సర్వ సాధారణంగా బలహీనత మొదలైన లక్షణాలు కనబడుతూవుంటవి. ఈ లక్షణాలు గోచరించటం తోనే తగిన చికిత్స చేయకపోతే, వుత్తరోత్తరా అమితదాహం, ఆకలి, నోరు, గొంతు ఎండుక పోవుట, దురద, కాళ్లలో సంకటం, బరువు తగ్గటం, శరీరమంతా పొట్లు, కీళ్లవాతం, కళ్ల పొర, టి. బి, కురుపులు, రాచపుండు, తదితర తీవ్రవ్యాధులకు గురికావలసి వస్తుంది. "వీనస్ చారం" బిళ్లలు వాడి వేలాది మంది శమనంపొంది మృత్యువాతపడకుండా తప్పించుకున్నారు. "వీనస్ చారం" బిళ్లలు ప్రాచీన యునాని వైద్యసిద్ధాం తం ప్రకారం శాస్త్రీయంగా అరుదైన మూలి కలతోను, వనస్పతుల సారములతోను, స్వాభావిక మైన క్షారములతోను తయారుచేయబడ్డవి. ఈ చికిత్సమొదలుపెట్టిన రెండవ, లేదా మూడవ రోజునుంచే అమితదాహం మూత్రంలో చక్కెర తగ్గి, తరుచుగా మూత్రవిసర్జన చేయుటం నిలిచి పోతుంది. కొద్దిరోజులలోనే మీకు సగానికి పైగా స్వస్థత చేకూరినట్లనిపించును. "వీనస్ చారం" ఖర్చు తక్కువ. నిరపాయమయినది. తీసుకొనడం సులభం. ప్రత్యేక కఠినపథ్యాలుకానీ, ఉపవాసాలు చేయవలసిన అవసరంకానీ వుండవు. రోగులు పుష్టికోసంబలప్రవర్ధకమైన వివిధపదార్థములను భుజించవచ్చును. కోరినవారికి పూర్తి వివరాలుకల సారస్వతం ఇంగ్లీషులో పంపబడును. 50 బిళ్లల ఖరీదు 8.75 న.పై. ప్యాకింగ్, పోస్టేజి వుచితం.

(Selling Agents):
Barrys Commercial Corporation (WHA)
27/A Dhurumtollah Street,
Calcutta-13.

# ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

## ఉగాది నవలల పోటీ

## రు 2,500 లు బహుమతులు

శోభకృతు సంవత్సరారంభసమయంలో కూడా నవలల పోటీ నిర్వహించాలని సంకల్పించాము. రచయితలకు, రచయిత్రులకు ఇతోధికమైన ప్రోత్సాహం ఇవ్వడానికి నిశ్చయించాము.

శోభకృతు ఉగాది నవలల పోటీలో గెలుపొందే నవలలకు ఈ దిగువ పేర్కొన్న విధంగా బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము:

మొదటి బహుమతి రు 1,500 లు

రెండవ బహుమతి రు 600 లు

మూడవ బహుమతి రు 400 లు

పోటీలో పాల్గొనేవారు పాటించవలసిన నిబంధనలు ఇవి :

1. రచన 250 అరఠావు కాగితాలకు మించరాదు.
2. సిరాతో, కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయాలి.
3. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
4. సాంఘిక, చారిత్రిక ఇతివృత్తం ఏదైనా ఎన్నుకొనవచ్చు.
5. అనువాదాలుకాక స్వీయ రచనలు మాత్రమే పోటీకి పంపాలి.
6. బహుమతిపొందని రచనలలో ప్రచురణార్హమైనవి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
7. బహుమతి పొందని రచనలను, ప్రచురణార్హం కాని రచనలను త్రిప్పి పంపగలము.
8. పోటీకి పంపే రచనలను 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, చిత్తూరు'కు పంపాలి.
9. కవరుమీద 'ఉగాది నవలల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.

ఉగాది నవలల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరితేది

1963 జనవరి 31

రచయితలు ఈ అవకాశం వినియోగించుకొని, తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందజేయాలని అర్థిస్తున్నాము. —ఎడిటర్


అతని కొక ఆకర్షణ కలిగించానని.

ఔను, బాబయ్యా, అతను కనిపించకపోతే తల్లడిల్లిపోవడం, అతనివెంట షికార్లకూ, సినిమాలకూ, సభలకూ వెళ్లడం, అతనితో ఒకే కంచంలో తినడం, ఒకే గదిలో పడుకోవడం.... ఇవన్నీ చాలవూ...అతనికి నామీద అనురాగం ఏర్పడ్డానికీ, నా కతనిమీద అనురాగం ఉన్నట్లు సూచించడానికీనూ....

అదేమాట అతనోనాడు అనేసరికి, నాకు విపరీతమైన అసహ్యం కలిగింది అతనిమీద. అంతవరకూ అతనిమీద ఉన్న గౌరవం, అభిమానం అన్నీ పటాపంచలయిపోయాయి. అతనూ అందరిలాంటి మనిషే అనిపించింది. అనిపించడం తడవుగా రెండు విసుర్లు విసిరేశాను. అంతే. ఆ రాత్రి ఎనిమిదింటికి అతను బజారుకు వెళ్లొస్తానని చెప్పాడు. మళ్లీ ఈనాడు....." అని సుశీల కంట నీరు పెట్టే,

"నిజమే, బాబయ్యా, అతనూ మనలాంటి మనిషే. కాక దేవలోకంనుంచి వూడిపడితే నా దగ్గరా, నీ దగ్గరా ఎందుకుంటాడు? ఉప్పూ, కారమూ తినే మనుషుల ప్రకృతి అతనిలోనూ ఉంది. అందుకే అతను నాలుగు నెలలపాటు పరిశీలించి, పరిశీలించి ఆ రోజు నన్నడిగాడు. నేను చాలా పొరపాటుగా తోసిపారేశాను. పారేసినందుకు ఈ సంవత్సరమంతా పశ్చాత్తాపంతో కుములుతూనే ఉన్నాను. ఆమధ్య నీతోనేకాదూ అన్నాడన్నావు—'జీవితంలో ఒక ప్రాణస్నేహితురాలిని, ఆత్మీయురాలిని దూరం చేసుకున్నందుకు గుండె కుములుతూనే ఉన్నది. అయినా ఇందులో ఇద్దరమూ దోషులంకాదు. కాకపోయినా శిక్ష నన్నే వరించింది. అనుభవిస్తాను' అని? ఆ మాట నువ్వు చెప్పి నప్పటి నుంచీ నా మనస్సు మరీ అతనిమీద నిలబడిపోయింది. ఈ పాపానికి ప్రాయశ్చిత్తంగా అతని జీవిత సహచరిగా ఉందామనే నిశ్చయానికి వచ్చాను, బాబయ్యా" అన్నది, పైటతో కన్నులు ఒత్తుకుంటూ.

వెంకటప్పయ్య చుట్ట విసిరేసి వచ్చి, ఆమె ముఖంలోకి చూస్తూ, "నిజం చెపుతున్నావా, తల్లీ?" అని ఎంతో ఆప్యాయంగా అడిగాడు.

"నిజమే, బాబయ్యా. నేను నిశ్చయించుకున్నాను. అతనికంటె నాకు భర్త కాదగ్గవాడు లేడు" అని సుశీల అంటుండగా, అతను ప్రవేశించాడు.

"గురువుగారూ, నమస్కారం. నా వివాహానికి నేనే పిలుద్దామని వచ్చాను. మీరు రాలేకపోతే ఇప్పుడే ఆశీర్వదించండి. వీధి గుమ్మంలో మా ఆవిడ్ని నిలబెట్టి వచ్చాను. ఆదీ మీ శిష్యురాలే... మంజుల....మమ్మల్ని ఆశీర్వదించండి" అని పాదాలమీద వ్రాలాడు.

అతని వెనుకనే మంజుల కూడా వ్రాలింది.

తడి లేని శూన్య నేత్రాలతో ఉన్న సుశీలను చూసి నిట్టూర్చాడు వెంకటప్పయ్య. ★

పాడుతూ, 'విలాసిని విలసతి కేళిపరే' అని ఆలాపిస్తుంటే, 'అమ్మడూ, నువ్వు పాడేపాటలు నాకెంత కైపెక్కిస్తాయో తెలుసా' అన్నాడు. ఆ మాటతో నేనెంతో ఉలిక్కిపడ్డాను. ఆరోజు వరకూ నే నతన్ని ఏ దృష్టితో చూస్తున్నానో తెలీదు. అతను నన్ను మరో దృష్టితో చూస్తున్నట్లు ఆవేళ అనుమానం కలిగింది. కలిగినా ఆ అనుమానం ధ్రువపడే రీతిలో అతని ప్రవర్తన నాకు కనిపించలేదు. ఆరోజు మొదలు

# స్వయంకృతం

నేనా పాట పాడినప్పుడల్లా అతనిమైపు నవ్వుతూ చూసేదాన్ని. 'నవ్వే కళ్లతో నువ్వు అలా చూడకు' అనేవాడు. అత నలా అనేకొద్దీ నేనా పాట పాడుతూ నవ్వేదాన్ని. అప్పట్లో అది నాకంతగా తెలీకపోయినా, ఆలోచిస్తుంటే ఇప్పుడనిపిస్తుంది—అటువంటి వాటితో నేను